# యువ శాస్త్రవేత్తలు కావాలనుకుంటున్నారా..!

- 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంచి అవకాశం

పెద్దపల్లి, మార్చి14: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) యువ శాస్త్రవేత్తలను తయారు చేయాలనే ఉద్దేశంతో యువ విజ్ఞాన్ కార్యక్రమాన్ని(యువికా) 2019 నుంచి కొనసాగిస్తున్నది. అందు లో భాగంగా యువికా – 2025 గానూ యుంగ్ సైంటిస్టుల పేరిట ఈనెల 23వ తేదీ దాకా తొమ్మిదో తరగతి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. పాఠశాల విద్యార్థులకు అంతరిక్ష సాంకేతికత ,అంతరిక్షశాస్త్రాలపై అవగాహన, వాటిని నిజ జీవితంలో ఉపయోగించుకోవడం వంటి ప్రాథమిక జ్ఞానం అందించడమే లక్ష్యంగా పనిచేస్తుంది.

**ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ..**

ఈనెల 23 వరకు దరఖాస్తుల స్వీకరిస్తారు. ఏప్రిల్ 7 ఎంపికైన జాబితా విడుదల చేస్తారు. మే 19 నుంచి 30 వరకు 2 వారాల వరకు ఏడు కేంద్రాల్లో ఎంపికైన విద్యార్థులకు ఆవాస శిక్షణ ఇస్తారు. 2025 జనవరి ఒకటో తేదీ నాటికి 9 తరగతి చదువుతున్న విద్యార్థులు అధికారిక ఇస్రో వెబ్ సైట్‌లో (www.isro. gov. n), (https:// jigyana.iirs.gov. in/yuvika) దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వెబ్‌సైట్ ఓపెన్ చేసిన తర్వాత యువికా ఆప్షన్ పై క్లిక్ చేయాలి. విద్యార్థికి సంబంధించిన వివరాలను లాగిన్ ద్వారా పూర్తి చేయాలి. మెయిల్ ఐడీకి ఒక లింక్ వస్తుంది. మొదట విద్యార్థి స్పేస్ క్విజ్‌లో పాల్గొనాలి.

**ఎంపిక విధానం:**

8వ తరగతిలో వచ్చిన మార్కులను 50 శాతంగా తీసుకుంటారు. ఆన్‌లైన్ క్విజ్ ప్రతిభకు 10శాతం, ఇంతకు ముందు పాల్గొన్న జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్లకు 10శాతం, ఒలింపియాడ్, స్పోర్ట్స్, స్కౌట్ అండ్ గైడ్స్ /ఎన్‌సీసీ/ఎన్ఎస్ఎస్‌లో పాల్గొన్న వారికి 5 శాతం చొప్పున వెయిటేజీ ఇస్తారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు 15శాతం వెయిటేజీ కల్పించి ఎంపిక చేస్తారు.

యువికా కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులకు ఇస్రో ఆధ్వర్యంలో అంతరిక్షం సాంకేతికత, అంతరిక్ష శాస్త్రంపై అవగాహన, అంతరిక్ష శాస్త్ర అనువర్తనాలపై ప్రాథమిక జ్ఞానం అందిస్తారు. వివిధ చర్చా వేదికల్లో పాల్గొంటారు. అంతరిక్ష కేంద్రాల్లోని ప్రయోగశాల సందర్శన, అక్కడ ప్రముఖ శాస్త్రవేత్తలతో సమావేశం, ముఖాముఖి చర్చలు, రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పిస్తారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

యువ శాస్త్రవేత్తలు కావాలనుకునే 9వ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గతేడాది పెద్దపల్లి జిల్లా నుంచి రాగినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రంగు కీర్తన ఎంపికై శిక్షణ పొందింది. మరింత సమాచారం కోసం జిల్లా సైన్స్ అధికారి బీ రవినందన్ రావును సెల్ నంబర్ 9951504622లో సంప్రదింపవచ్చు.

**- డీ మాధవి, డీఈవో పెద్దపల్లి**

# ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం అన్యాయం

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్

పెద్దపల్లి, మార్చి14: ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయటం అన్యాయమని బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదేశాలతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ రాస్తా వద్ద రాజీవ్ రహదారిపై పార్టీ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, తానిపర్తి మోహన్ రావు, నాయకులు మాట్లాడారు. 420 హామీలపై కాంగ్రెస్ చేస్తున్న మోసం, ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను వంచించిన విషయాలపై అసెంబ్లీలో సమాధానం చెప్పాల్సి వస్తుందని జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తు ధర్నా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాపాలనకు బదులుగా నియంతృత్వ పాలన కోనసాగుతుందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేవలం డైవర్షన్ పాలిటిక్స్‌లతో, అసెంబ్లీలో అకారణంగా జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్ని అమలు చేసేదాకా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సలేంద్ర రాములు, పూదరి చంద్రశేఖర్, లైసెట్టి బిక్షపతి, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్, కొంతం సురేష్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొంకూరి అఖిల్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, పందిళ్ళ లక్ష్మణ్, ఫహీం, గాజుల అరుణ్, బాలసాని నరేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, వేణుగోపాలరావు, లవన్ కుమార్, తీగల సదయ్య, మెట్టు సమ్మయ్య గౌడ్, మేకల కుమార్ యాదవ్, సలేంద్ర శ్రీనివాస్, రమేష్, బొంకూరి మధు, గుర్రం అనిల్ కుమార్, కుక్క మనోజ్, సంతోష్ పాల్గొన్నారు.

పెద్దపల్లిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఆర్నెల్లు గడిచినా పనులు ఆలస్యమే

- కాచాపూర్‌లో పత్తాలేని విద్యుత్ ఉప కేంద్రం పనులు
- కొలిక్కిరాని స్థలం సమస్య
- ఆరు నెలలుగా ఎదురు చూపులు

జూలపల్లి, మార్చి 14 : కాచాపూర్‌లో విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులపై నిర్లక్ష్యపు నీడ ఆవరించింది. నిర్మాణ పనుల కోసం ఆరు నెలల క్రితం ఏర్పాటు చేసిన శిలాఫలకం అధికారుల అలసత్వాన్ని వెక్కిరిస్తున్నది. ఉప కేంద్రానికి స్థలం కేటాయించి నెలలు గడుస్తున్నా ఖరారు చేయకపోవడం శాపంగా మారుతున్నది. అదే సర్వే నంబర్‌లో దాదాపు ఏడెకరాల స్థలం గ్రానైట్ క్వారీ కోసం రెవెన్యూ అధికారులు అనుమతులు ఇచ్చారు. క్వారీ సమీపంలోనే విద్యుత్ సబ్ స్టేషన్‌కు ఏడెకరాల స్థలం కేటాయించారు. క్వారీలో బ్లాస్టింగ్‌తో సబ్ స్టేషన్‌కు ప్రమాదం పొంచి ఉందని ట్రాన్స్‌కో అధికారులు ఆ స్థలం వద్దంటూ తిరస్కరించారు. నెలల తరబడి స్థల సమస్య ఓ కొలిక్కిరాక అధికార్లను పట్టిపీడిస్తున్నది. ప్రభుత్వం విద్యుత్ కొరతను తీర్చడానికి కాచాపూర్ శివారులో 132/33 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేసింది. ఈ క్రమంలో సర్వే నంబర్ 299లో ఏడెకరాల స్థలాన్ని రెవెన్యూ అధికారులు తొలుత ఎంపిక చేశారు. గతేడాది సెప్టెంబర్ 14న ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎంపీ, ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. ఇప్పటి దాకా స్థల సమస్య తీర్చక, పనులు మొదలు పెట్టకపోవడంపై విద్యుత్ వినియోగదారు నుంచి నిరసన వ్యక్తమవుతుంది. ఆరు నెలలు గడిచినా స్థలం ఎంపిక చేయలేక అధికారులు చేతులెత్తేశారు. గ్రామ శివారులో ప్రభుత్వ స్థలాలు పుష్కలంగా అందుబాటులో ఉన్నా స్థలం ఎంపికను తేల్చలేకపోతున్నారు. ప్రభుత్వ స్థలాలు కొంతమంది ఇష్టానుసారంగా అక్రమించుకున్నారనీ, అధికారులు ఆ స్థలాలు గుర్తించి సబ్ స్టేషన్‌కు కేటాయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాచాపూర్‌లో విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకం

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, నర్రావుల ఎల్లమ్మ, భర్త: జన్నయ్య, వయస్సు: 46 సం॥లు, వృత్తి: బిజినెస్, ఇ.నెం. 2-41/1, గ్రా॥ గుండారం మం: కమాన్‌పూర్, జిల్లా: పెద్దపల్లి, జిల్లా పెద్దపల్లి సబ్ జిల్లా మంథని జిల్లా ప్రజా పరిషత్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మండల ప్రజా పరిషత్ మరియు రెవెన్యూ మండలం కమాన్‌పూర్ కోడ్ నెం.014 యందలి సర్వేనెంబర్‌లు 252/1, 252/3, విస్తీర్ణము 614 చ॥ గజాలు, 512,36, చ.మీ.లు గ్రామ పంచాయతి మరియు రెవెన్యూ గ్రామము గుండారం లోగల ఖాళీ స్థలములో కల ఈ హద్దులు:

తూర్పు : గుర్రల రాయమల్లు ఖాళీ స్థలము
పడమర : 9 ఫీట్ల వెడల్పు దారి
ఉత్తరం : కాలువ
దక్షిణం : పిడుగు రాములు గారి ఖాళీ స్థలము

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్షయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుమన్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ఫర్టిలైజర్ సిటీ : రామగుండం కమిషనరేట్‌లో హోలీ వేడుకల్లో సీపీ, అధికారులు

పెద్దపల్లి టౌన్ : హోలీ వేడుకల్లో మహిళల కేరింతలు

# వాడవాడలా రంగుల సంబురం

పెద్దపల్లి : హోలీ వేడుకల్లో మమతారెడ్డి దంపతులు

జూలపల్లి : పెద్దాపూర్‌లో పని ప్రదేశంలో కూలీలతో బీఆర్ఎస్ నాయకులు

జిల్లాలో హోలీ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్దా తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. ప్రధాన కూడళ్లలో డీజే సౌండ్స్ మధ్య నృత్యాలతో హోరెత్తించారు.పలు చోట్ల యువకులు బైక్‌లపై ర్యాలీలు తీశారు. రామ గుండం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన వేడు కల్లో రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, పోలీసు ఉన్నతాధికారులు రంగులు చల్లుకున్నారు. ఇక్కడ మంచిర్యాల డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి ఉన్నారు. పెద్దపల్లిలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ ప్రశాంత్ రెడ్డి దంపతులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. కుటుంబ సభ్యులతో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు వేడుకలు నిర్వహించారు. జూలపల్లి మండలం పెద్దాపూర్‌లో ఈజీఎస్ పనుల ప్రదేశంలో బీఆర్ఎస్ నాయకులు కూలీలతో సంబరాలు చేసుకున్నారు.

**-నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్**

మంథని : శ్రీరామ కాలనీలో హోలీ వేడుకల్లో కాలనీ వాసులు

కోల్‌సిటీ: గోదావరిఖని 31వ డివిజన్‌లో రంగులు చల్లుకుంటూ చిన్నారుల కేరింతలు

# మందు బాబులకు అడ్డాగా..

## సెంటినరీ కాలనీ రామాలయ ఉసిరి వనం

సెంటినరీకాలనీలోని రామాలయ ఉసిరి వనంలో మందు బాబులు

రామగిరి, మార్చి14: సెంటినరీకాలనీ కోదండ రామాలయంలోని ఉసిరి వనం మందు బాబులకు అడ్డాగా, అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతున్నది. శుక్రవారం హోలీ పండుగా సందర్భంగా ఓ రాజకీయం పార్టీలోని కొందరు పవిత్ర ఆలయ ఆవరణలో మాంసాహారం, మద్యం తాగుతూ డీజే సౌండ్‌లతో ఆలయ ఆవరణను అపవిత్రం చేశారు. కార్తీకమాసం రోజున, సత్యనారాయణ వ్రతాల సమయంలోనా ఉసిరి చెట్ల కింద పూజలు, సహాపంక్తి భోజనాలు చేసే స్థలాన్ని మందుబాబులకు అడ్డాగా మార్చడంతో భక్తుల మనోభావాలు దెబ్బ తింటున్నాయి. కాగా మందుబాబులు మాత్రం తాము ఆలయ కమిటీ అనుమతితోనే సంబరాలు చేసుకుంటున్నామని చెప్ప డం కొసమెరుపు. ఈ ఘటన పై ఆలయం కమిటీ చర్యలు చేపట్టాలని భక్తులు డిమాండ్ చేశారు.

# సైబర్ నేరానికి పాల్పడిన ఇద్దరి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాజు గౌడ్

మంథని/మంథని రూరల్, మార్చి14: ఓ మహిళ బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు కాజేసిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజు గౌడ్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మంథని మండలం ధర్మారం (గద్దలపల్లి) గ్రామానికి చెందిన కందుకూరి లక్ష్మి కుమారుడు చనిపోయాడు. అతని బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 4. 49లక్షలను 2024 మే 5న లక్ష్మి తన ఎస్‌బీఐ ఖాతాలోకి బదిలీ చేయించుకుంది. తరువాత అదు ఏడాది ఆగస్టు 4న డబ్బులు డ్రా చేసుకునేందుకు లక్ష్మి బ్యాంకుకు వెళ్లింది. ఆమె అకౌంట్లో డబ్బులు లేవని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో మంథని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు డబ్బులు కాజేసిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు సీఐ రాజు గౌడ్ తెలిపారు. కేసు విచారణ అధికారిగా మంథని సీఐ బీరాజు బ్యాంకు స్టేట్మెంట్లు, టెక్నికల్ ఎవిడెన్స్ ద్వారా నిందితులను గుర్తించారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్‌కు చెందిన దామరకుంట అశోక్, గుండ్ర ప్రశాంత్ కుమార్ సులభంగా డబ్బులు సంపాదించేందుకు ఈ మోసానికి పాల్పడ్డారు. దామరకుంట అశోక్ బాధితురాలి మొబైల్ నంబర్‌కు లింకు పంపి ఆమె ఖాతాను తన పేటీఎంకు అనుసంధానం చేసుకున్నాడు. ఆమె ఖాతాలోని డబ్బులు డ్రా చేసుకొని జల్సాలకు,కుటుంబ అవసరాలకు వాడుకున్నాడు. నిందితులు నేరాన్ని అంగీకరించడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరికి ఓటీపీలు చెప్పవద్దని, లింకులను ఓపెన్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని గుర్తు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని, ఎవరైనా సైబర్ మోసాలు గాని లేదా ఇతర మోసాలు చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయి.ఇక్కడ ఎస్ఐ రమేశ్‌తోపాటు సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★హైదరాబాద్‌లో నూతన నగరం ఫ్యూచర్ సిటీ శ్రీశైలం హైవే మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్స్ కలవు. 100 చ.గజాలు 6 లక్షలు మాత్రమే... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 100% రిటర్న్స్... EMI కలదు. Cont: 8008091512.
NT-330716

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

# ఏటీఎం లోకి దూసుకెళ్లిన కారు

- తృటిలో తప్పిన ప్రమాదం

రామగిరి : ఏటీఎం గద్దెను ఢీకొన్న కారు

రామగిరి, మార్చి 14 : సెంటినరీకాలనీలోని ఎస్బీఐ ఏటీఎంలోకి శుక్రవారం కారు తీసుకెళ్లింది. సెంటనరీ కాలనీకి చెందిన సింగరేణి అధికారి రవీందర్ తను నడుపుతున్న కారు అదపు తప్పి ఏటీఎం లోకి దూసుకుపోవడం కెళ్లి ఏటీఎం గద్దెకు ఢీకొంది. కారు ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో రవీందర్ ప్రమాదం నుంచి సల్ప గాయాలతో బయటపడ్డాడు. ఆ సమయంలో ఏటీఎం వద్ద ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బాధితుడు రవీందర్‌ను 108 అంబులెన్స్‌లో సిబ్బంది స్థానిక డిస్పెన్సరీకి చికిత్స నిమిత్తం తరలించారు.

**కారును ఢీకొట్టిన లారీ**

జ్యోతినగర్, మార్చి 14: ఎన్టీపీసీ రాజీవ్‌రహదారిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారును లారీ ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జయింది. ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో యూ టర్న్ తీసుకుంటున్న కారును వెనుకాల నుంచి టిప్పర్ లారీ వేగంగా ఢీకొట్టింది. దీంతో కారు వెనుక భాగం పూర్తిగా దెబ్బతిన్నది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. ప్రమాద ఘటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

మంథని రూరల్, మార్చి14: మంథని మండలం గోపాల్‌పూర్ గ్రామంలో పేకాట స్థావరం పై పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గోపాల్‌పూర్ గ్రామంలో పేకాడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. పేకా డుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఐదు బైక్‌లు, రూ. 2800 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న పేకట ఆడటం చట్ట వ్యతిరేకమని ఎవ్వరైన పేకట ఆడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## దొరికిన సెల్‌ఫోన్ పోలీసులకు అప్పగింత

రామగిరి మార్చి 14 : బేగంపేట గ్రామానికి వెళ్లే రోడ్‌లో టైర్ల పంక్చర్ షాప్ వద్ద విలువైన సెల్ ఫోన్ నవాబ్‌పేట గ్రామానికి చెందిన కట్ట మనోహర్‌కు దొరికింది. ఆ యువకుడు సెల్ ఫోన్‌ను వెంటనే రామగిరి పోలీస్‌లకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నారు. దొరికిన సెల్ ఫోన్ అప్పగించిన ఏఎస్సై స్వామి సదరు యువకుడిని అభినందించారు. పోర్టల్ యాప్ ద్వార ఎవరి సెల్ ఫోనో గుర్తించి అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు.

## ముస్లింలకు ఇఫ్తార్

సుల్తానాబాద్, మార్చి 14 : సుల్తానాబాద్‌లోని 9వ వార్డు మాజీ కౌన్సిలర్ గొట్టం లక్ష్మీమల్లయ్య, వారి కుమారుడు బీఆర్ఎస్ నాయకుడు గోట్టం మహేశ్ ఆధ్వర్యంలో శుక్రవార ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, నాయకులు పారుపెల్లి గుణపతి, రఫీక్, గాజుల అరుణ్, ముస్లింలు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి